# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

# కేంద్ర కమిటీ

**పత్రికా విజ్ఞప్తి**

**31 అక్టోబర్, 2022**

## కామ్రేడ్ సలీమ్ అమరత్వం పట్ల సీ(ఎం)పీఏకు సంతాపం!

కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ ఆఫ్ ఆఫ్ఘనిస్తాన్ కేంద్ర కమిటీ ముఖ్య సభ్యుడు కామ్రేడ్ సలీమ్ అమరత్వం పట్ల ఆ పార్టీ కేంద్ర కమిటీకి, క్యాడర్ లకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ గాఢ సంతాపం తెలియజేస్తున్నది. ఆయన బంధుమిత్రుల దుఖాన్ని పంచుకుంటున్నది.

కామ్రేడ్ సలీమ్ అమరత్వం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి మరో నష్టం. గడచిన కాల నూతన ప్రజాస్వామిక ఉద్యమాలకు, 'ఫైటింగ్ ఆర్గనైజేషన్ ఫర్ ది రెస్క్యూ ఆఫ్ ఆఫ్ఘనిస్తాన్'కు ఒక నాయకుడిగా సుదీర్ఘ అనుభవం ఉన్న కామ్రేడ్ సలీమ్ సీ(ఎం)పీఏ ఏర్పాటుకు కృషి చేసారు. తీవ్ర అనారోగ్యంతోనే, ఆఫ్ఘనిస్తాన్ కమ్యూనిస్టు (మావోయిస్టు) ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు, మార్క్సిజం–లెనినిజం–మావోయిజాన్ని ఎత్తిపట్టేందుకూ తన యావత్తు శక్తినీ ఒడ్డారు. ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సమన్వయానికి దోహదం చేసారు.

కామ్రేడ్ సలీమ్ ఆశయాలను కొనసాగిస్తామని, అంతర్జాతీయ సంఘీభావాన్ని బలోపేతం చేస్తామని ఆయన స్మృతిలో శపథం చేద్దాం. ఈ భూమిపై సామ్రాజ్యవాదాన్ని తుదముట్టించి, ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజాన్ని నెలకొల్పేందుకు కృషి చేద్దాం.

**అభయ్**

**అధికార ప్రతినిధి,**

**కేంద్ర కమిటీ**